# Andhra Jyothi

## డిసెంబరు 3 నుంచి సివిల్స్ మెయిన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: సివిల్స్-2016 మెయిన్ షెడ్యూల్‌ను యూపీఎస్సీ మంగళవారం ప్రకటించింది. డిసెంబరు 3 నుంచి 9వ తేదీ వరకు ఈ పరీక్షను నిర్వహించనున్నారు. కాగా ఈ మెయిన్ పరీక్షను రోజూ రెండు సెషన్లుగా జరుపుతారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటలకు వరకు పరీక్ష ఉంటుందని అధికారులు ప్రకటించారు. మెయిన్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇంటర్వ్యూ విధానానికి అర్హత సాధిస్తారు. సివిల్స్‌ను యూపీఎస్సీ ప్రతియేటా మూడు దశలుగా నిర్వహిస్తుంది. ప్రిలిమ్స్ ఫలితాలను ఇప్పటికే వెలువరించిన సంగతి తెలిసిందే. మెయిన్ ఎగ్జామినేషన్ టైం టేబుల్, ఇతర వివరాలను యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ www.up-s-c.-go-v.in లో చూడొచ్చు.